**RELEASED FROM**
***CPI(M) state office***
H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202
E-mail: cpimap@gmail.com

# - వామపక్ష పార్టీలు

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

విజయవాడ,
తేది : 18 సెప్టెంబర్, 2018.

## పశ్చిమగోదావరి జిల్లా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌ను వెంటనే ఎస్సీ, ఎస్టీ చట్టం క్రింద అరెస్టు చేయాలి.

పశ్చిమగోదావరి జిల్లా ఏలూరులోని ఐఎంఎల్ డిపో కార్మిక మేస్త్రీగా పనిచేస్తున్న రాచీటి జాన్‌ను "మాదిగ నా కొడకా నేను చెప్పింది నీవు చేయవా" అంటూ కులం పేరుతో తిట్టి, కాలుతో తన్నిన దెందులూరు టిడిపి ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌ను తక్షణమే ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం క్రింద అరెస్టు చేసి రిమాండ్‌కు పంపాలని వామపక్ష పార్టీలు డిమాండ్ చేస్తున్నాయి.

ఐఎంఎల్ డిపోలో 78 మంది కార్మికులు పనిచేస్తున్నారు. ఈ డిపో రాష్ట్ర ప్రభుత్వ ఎక్సైజ్ శాఖా ఆధీనంలో వుంటుంది. నిబంధన ప్రకారం కార్మికుడు డిపోలో దొంగతనం చేస్తే అతనిపై కఠిన చర్యలు తీసుకోవాలని యూనియన్ నిర్ణయించింది. ఆ నిర్ణయం మేరకు గతంలో ఇద్దర్ని పని నుండి తొలగించడం జరిగింది.

ఇటీవల ఒక కార్మికుడు పదే పదే దొంగతనం చేస్తుంటే అనేకసార్లు మందలించారు. తాజాగా దొంగతనం చేసి పట్టుబడడంతో అతనిని కూడా పని నుండి తొలగించడం జరిగింది. దొంగతనం చేసిన వ్యక్తి ఎమ్మెల్యే ప్రభాకర్ దగ్గరకు వెళ్ళడంతో తనకు సంబంధం లేని కార్మిక సంఘం వ్యవహారాలలో ఎమ్మెల్యే ప్రభాకర్ జోక్యం చేసుకొని మేస్త్రీ జాన్‌ను దుగ్గిరాలలో ఉన్న తన ఇంటికి రమ్మని పిలిపించాడు. జాన్ కొంత మంది కార్మికులతో ఎమ్మెల్యే ఇంటికి వెళ్ళి జరిగినదంతా వివరించడం జరిగింది. ఎమ్మెల్యే పని నుండి తొలగించిన కార్మికుణ్ణి పనిలోకి పెట్టుకోవాలని, ఒత్తిడి చేశాడు. అందుకు జాన్ అంగీకరించకపోవడంతో ఎమ్మెల్యే ప్రభాకర్ పోయి "మాదిగ నా కొడకా నీవు మేస్త్రివా? నేను చెప్పినట్టు చేయవా. నీకు ఎంత పొగరురా" అని కులం పేరుతో తిట్టి కాలుతో తన్నగా జాన్ కిందపడిపోయాడు. పడపోయిన జాన్‌ను ఎమ్మెల్యే కొట్టాడు. ఎమ్మెల్యే గన్‌మెన్‌లు కూడా జాన్‌ను కొట్టడం జరిగింది. ఎమ్మెల్యే అనుచరులు నేతల రవి, చుక్కా ఈశ్వరరావు, చుక్కా వెంకటేశ్వరరావులు కూడా కొట్టారు.

ఈ విషయమై కార్మిక సంఘం, వామపక్ష పార్టీలు, దళిత సంఘాల నాయకులు పోలీసు అధికారులు డిఐజి మొదలు ఎస్ఐ వరకు ఫిర్యాదు చేయడం జరిగింది. కాని వారు పట్టించుకోలేదు. ఎఫ్ఐఆర్ నమోదు చేయడానికే భయపడుతున్నారు.

ఎమ్మెల్యే ప్రభాకర్‌పై ఇప్పటికే అనేక కేసులున్నాయి. ఇతను గతంలో ఎమ్మార్వో వనజాక్షిని దూషించాడు. కొట్టాడు. ఫారెస్టు సిబ్బంధిని కొట్టాడు. అంగన్‌వాడీ నాయకురాళ్ళను తిట్టాడు. నేడు జాన్‌ని తిట్టి, కొట్టాడు. వీధి రౌడీలా ప్రవర్తిస్తున్న ఎమ్మెల్యే ప్రభాకర్‌పై తక్షణమే ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం క్రింద కేసు నమోదు చేసి అరెస్టు చేయాలి. జాన్‌ను కొట్టిన గన్‌మెన్‌లను సస్పెండ్ చేయాలి. ఎమ్మెల్యే అనుచరులపై కేసు నమోదు చేయాలి.

దళిత తేజం, చంద్రన్న దళితబాట పేరుతో దళిత పేటల్లో ఊరేగుతూ దళిత నాయకుణ్ణి కొట్టిన ఎమ్మెల్యే ప్రభాకర్‌పై తక్షణమే ముఖ్యమంత్రి చంద్రబాబు చర్య తీసుకోవాలని వామపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి.

| | | | |
|---|---|---|---|
| (కె.రామకృష్ణ)<br>సిపిఐ | (పెనుమల్లి మధు)<br>సిపిఐ(యం) | (వై.సాంబశివరావు)<br>సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ | |
| (గుర్రం విజయకుమార్)<br>సిపిఐ(యంఎల్) | (కాటం నాగభూషణం)<br>యంసిపిఐ(యు) | (బి.బంగార్‌రావ్)<br>సిపిఐ(యంఎల్) లిబరేషన్ | |
| (చిట్టిపాటి వెంకటేశ్వర్లు)<br>సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ | (బి.ఎస్. అమర్‌నాథ్)<br>యస్‌యుసిఐ(సి) | (పి.వి.సుందరరామరాజు)<br>ఫార్వర్డ్‌బ్లాక్ | (జానకి రాములు)<br>రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ |